# పరిణామం

## సుబ్బలక్ష్మి

పెళ్ళిల్లు నిర్జనంగా వుంది. అంతా మొగ పెళ్లివారికి ఎదురు సన్నాహం ఇవ్వడానికి వెళ్ళారు. సంధ్య వేళ మంచంమీద పడుకొనిఉన్న పెళ్ళికూతురు శ్రీమణి బుర్రలోకి అంతులేని ఆలోచనలు వస్తున్నాయి. ఒక్క సంవత్సరంలో వచ్చిన విచిత్ర పరిణామం ఆశ్చర్యం కలిగిస్తోంది శ్రీమణికి. దీనికి కారకు లెవరు? తానా, తన తండ్రా లేక అతనా? సరిగా సంవత్సరం క్రితం తాను ఏం చేస్తున్నది, ఏ పరిస్థితులలో ఉన్నది? ఆహా, దైవఘటన అంటే ఇదే కాబోలు.

అది రెండేండ్ల క్రిందటి మాట. తాను B. Sc. ఫస్టు క్లాసులో పాసు అయినట్లు తెలిసినవాడు తన తండ్రి కళ్లు తృప్తితో మెరిశాయి. నాన్న కెంత సంతోషం కలిగించాను! అని తాను సంతసించింది. ఇంక పైచదువుకి ఎలాగూ, పంపదలుచుకోలేదు నాన్న. అది తనకీ తెలుసు. నాన్న పట్టుదలతో సంబంధాలు చూడటం మొదలు పెట్టారు. ఒక్కొక్కటి తప్పిపోయినప్పుడల్లా నాన్న ఎంతో బాధపడేవారు. పాపం నాన్నకి ఎంత శ్రమ! అని తానూ మనసులో కించపడేది. నెలలు గడిచిపోతున్నాయి.

ఓనాడు నాన్న వూరెళ్ళారు. ఆ సంబంధం స్థిరపరుచుకుని వస్తారనే అమ్మ నమ్మింది. తానుకూడా మనసులో అలానే అనుకొంది. మరునాడు నాన్న వచ్చి "పది వేలకి దమ్మిడీ తక్కువైతే మాటలే అనవసరమని అన్నాడే తండ్రి" అని అమ్మతో అన్నప్పుడు తనుకూడా చింతించకపోలేదు. నాన్న "ఇది ఎంతో సలక్షణమైన సంబంధం. ఇది కుదిరితే మనం గట్టెక్కినట్టే" అని అన్నప్పుడు అమ్మ "పిల్ల వచ్చింది కదండీ, ఇక కట్నాలు, కానుకలు సంగతేగా, ఎలాగో ఒప్పిస్తే సరి" అంది. తానుకూడా ఇది ఎలాగో స్థిరపడితే బాగుండు అనుకొంది. నాన్నకి శ్రమ తప్పుతుంది. పైగా తన చెల్లెలు, తమ్ముడు, ఇద్దరూ స్కూలుఫైనలు చదువుతున్నారు. [illegible] పెళ్ళి, తమ్ముడికి కాలేజీ చదువు [illegible]యి. నాన్నకి ఆ మూడొందలు [illegible]ప్ప వేరే ఆధారం లేదు. పది వేలు కావాలంటే ఎలా పోగుచేసి తెస్తారు?

ఓనాడు నాన్న ఆఫీసునించి ఇంట్లోకి రాగానే లోనికి వస్తూ "నువ్వు పంపమని వ్రాశావేమిటి మణీ?" అంటూ అందించారు. "అవును నాన్నా" అంది మెల్లగా కాఫీ కలుపుతూ. నాన్న ఇంకేమీ మాట్లాడలేదు. మరునాడు తానే స్వయంగా పూర్తిచేసి పంపింది. పది రోజులకి రమ్మని కార్డొచ్చింది రేడియోవారినుంచి. నాన్న మాట్లాడకుండా కార్డుతోపాటు పదిరూపాయల నోటుకూడా అందించి వాకిట్లోకి వెళ్లిపోయారు. తనకి ఆశ్చర్యము కలిగింది. తాను ఊరికే ఇంట్లో కూర్చుంటే పొద్దుపోదని "B. T. చదువుతాను నాన్నా, ఓ ఏడు కాలక్షేపం అవుతుంది" అంటే, ఉద్యోగం కోసం కక్కుర్తిపడ్డట్టు ఉంటుందమ్మా. ఆ B. T చదవకపోతేనేం? అని అన్నారు. మరి ఇది కేవలం ధనార్జనేకదా! ఎలా ఒప్పుకొన్నారు? తనమాట కొట్టివేయలేక, ఇచ్చి ఉంటారు నోటు. పోనీ వెళ్ళక మానేస్తే? తన నోటితో నాన్న ఒద్దని అననప్పుడు ఎందుకు మానటం? పైగా డబ్బుకూడా ఇచ్చారు. అంత పరువు తక్కువ పనిఅయితే ఖండితంగా ఒద్దనిఉండేవారు. తానేమీ యెదిరించి వెళ్ళదుకదా!

వెళ్ళింది. సెలక్టు అయింది. ఇంటికి వచ్చింది. మళ్ళీ యథాప్రకారంగా నిర్వ్యాపారం. అసలు ఏమీ తోచకే ఇదోటి పెట్టుకొంది. కాని రెండు మూడువారాలకోసారి ఓరోజు కాలక్షేపం. అంతే. ఆ ఏడు గడిచిపోయింది.

సీత, సుందరం, స్కూలు ఫైనలు పూర్తి చేశారు. ఇద్దర్నీ, పైకి పంపాలి. తనొక్కర్తికే నెలకి నూరు పంపేటప్పటికి ఇంట్లో ఇబ్బంది అయేది. ఇప్పుడు ఇద్దరికి పంపడం మరీ కష్టం. పోనీ సీతని చదువు మాన్పిద్దామంటే, అది నాన్నకి సుతరామూ ఇష్టంలేదు.

ఓనాడు తానే ఎత్తింది ప్రసంగం. "నాన్నా, మేం ముగ్గురం ఉంటాంనాన్నా గుంటూరులో ఇల్లు తీసికొని, ఇక్కడ ఊరికేనే ఉన్నానుగా?"

నాన్న ఆశ్చర్యంతో చూశారు తనవైపు.

"తమ్ముడు మగసాయం ఉన్నాడుగా, నేను వండి పెడుతుంటాను. కొద్దిలో తేలిపోతుంది ఖర్చు" అన్నది తాను.

నాన్న ఏం మాట్లాడలేదు. మరునాడు సాయంత్రం తాను దక్షిణపుదొడ్లో మల్లెపూలు కోస్తూండగా దగ్గరికి వచ్చి "ఎ. సి. కాలేజీలో సీట్లకోసం ప్రయత్నం చేస్తాను మణీ, అమ్మకికూడా నచ్చింది" అన్నారు. తాను నమ్మలేకపోయిందివార్త.

ఎరుకున్నవాళ్లింట్లో ఓ వాటా అద్దెకి పుచ్చుకొని ఉన్నారుముగ్గురూ. ఏదో కొద్ది మార్పు. పొద్దున్నా, సాయంత్రం, కొంచెం పని. అంతే. వాళ్లు కాలేజీకి వెళిపోతే తాను ఊరికే అలాగ పడుకొని కాలం గడపాలి. వాళ్ళు వొచ్చేదాకా పనీ లేదు, వ్యాపర్తిలేదు. మాట్లాడుకోడానికూడా ఎవరూ లేరు. ఇంటావిడ ఓ ముసలమ్మ. ఆమె స్నేహితురాండ్రు ఓ అరడజను ముసలివాళ్లే చేరతారు. వాళ్ళకబుర్లు తనకు నచ్చవు, ఏమీ తోచదు. నాన్న వారం విడిచి వారం ఆదివారంనాడు వచ్చి చూసిపోయేవారు.

ఓసారి నాన్నతో తానంది "ఇక్కడ గరల్స్ హైస్కూలులో లెక్కల ఎసిస్టెంటు పోస్టు ఖాళీగా ఉందట" అని. నాన్న అర్థం కానట్లు చూశారు. కాసేపున్నాక "నీఇష్టం తల్లీ" అని ఊరుకొన్నారు. నాన్న వెళ్ళిపోతూండగా "నాకేమీ తోచడంలేదు నాన్నా, అందుకని" అంది. "నీ ఇష్టం అన్నానుగా మణీ" అని వెళ్ళిపోయారు.

స్కూల్లో జాయినయింది. ముగురూ పదింటికల్లా ఇల్లు తాళం పెట్టి వెళ్ళిపోయేవారు. మళ్ళీ సాయంత్రం ఇంటికి చేరడం. తనకికూడా రోజులు ఇట్టే గడిచిపోతున్నాయి. వచ్చే తొంభైరూపాయిలు కొంత తన పాకెట్ మనీకింద, కొంత అవసర ఖర్చులకీ వాడేది. నాన్నకికూడా ఉసలాగా ఉంటున్నది. పైగా రేడియోప్రోగ్రాముల వల్ల కొంతవస్తుంది. దానితో అక్కడే ఏ చీరో కొనుక్కొని ఇంటికొచ్చేది తను.

ఓసారి తాను ఓగంట నాటికలో పాల్గొవాలి. రిహార్సల్సు కోసమని ముందుగా ఓసారి వెళ్ళింది. ఆ నాటకంలోనే పాల్గొంటున్న ఒక యువకుని చూసింది. ఎక్కడో చూసినట్లుంది ముఖం. కాని జ్ఞాపకం రాలేదు. రిహార్సల్సు అయిపోగానే కాంటీనుకి వెళ్లారు. అక్కడ అతనే తనని పలకరిద్దామని ప్రయత్నించినట్లు గ్రహించింది తను. కాని తానేమీ తొణకలేదు.

ప్రోగ్రామునాడు ఓగంట ముందుగానే ఎసింబిల్ అయారు అందరూ. అతను తన దగ్గరికి వచ్చి "నమస్కారం శ్రీమణిగారూ!" అన్నాడు. అప్పటికీ తన కసలు జ్ఞప్తికి రాలేదు. "జ్ఞాపకం లేదేమోలెండి, ఫరవాలేదు. వెడతాను" అని తలవంచుకుని వెళ్ళిపోయాడు. పాపం, ఎంత సిగ్గుపడ్డాడో, కాని తానేం చేస్తుంది? ప్రోగ్రాం మొదలెట్టేదాకా ఆలోచిస్తోనే ఉంది. ప్రోగ్రాం చివర పాల్గొన్న వాళ్ళ పేర్లలో అతని పేరు గోపాలం అని చెప్పడం వింది. [illegible]

# పరిణామం

జ్ఞాపకం వచ్చింది తనకి. అతను గోపాలమే సంవత్సరం క్రితం పది వేలు కావాలన్న గోపాలమే. అవును, తప్పక అతనే.

క్యాంటీనులో తానే పలకరించింది. "నమస్కారం గోపాలంగారూ!" అని. అతనిముఖం వికసించింది. "నీకింకా జ్ఞాపకం ఉన్నందుకు సంతోషం" అన్నాడు.

"లేకపోతే తమవంటివారిని మరచిపోతామా ఏమిటి?" అంది. అతను తలవంచుకొన్నాడు. ఎంతో బాధ కనపడింది ముఖంలో. అరె! ఎంత ఫీలవుతున్నాడో! ఎందుకు? తానన్న మాటల్లోని వ్యంగ్యం అర్థమయింది కాబోలు. అయితే ఆనాడు పదివేలడిగినపుడున్న ధీమజ మేమయింది? ఆనాడు లేని సిగ్గు ఈనాడెందుకు? అసలు సిగ్గుపడాల్సిన అవసరమేమిటి? అతనిపై కాలు ఉన్నాయి. తనచేతిలో కూడా ఉన్నాయి. తనకి ఏవగింపు కలిగింది. కాని, మాటలతో బాధపెట్టడం మంచిదికాదు. మర్యాదగానే మాట్లాడి అవతలికి తప్పుకొంటే సరి.

"సరి, వెళ్ళొస్తానండి" అని లేచింది. ఇంటికి వెళ్ళిపోయింది. కాని ఎందుకతనిని దెప్పానా? అని బాధపడుతూనే ఉంది. అతనికీ, తనకీ, ఈషణ్మాత్రం సంబంధం కూడా లేదు. తోటి రేడియో ఆర్టిస్టు, అంతే. మరి తాను మాటలతో దెప్పడానికి అధికారమెక్కడిది? తానుచేసింది తప్పు. ఎవరో ఆడపిల్లల్ని గన్నతండ్రి పది వేలూ, సమర్పించి, పిల్లనిచ్చిఉంటాడు. ఇక ఎప్పుడూ నోరు జారకూడదు. అనుకొంది.

ఓనాడు స్కూలునించి ఇంటికి నడిచి వస్తూండగా అతను ఎదురైనాడు. ఇతనీ వూళ్లో ఎందుకున్నాడు? చేతులో పుస్తకాలు ఉన్నాయి. తనచేతిలో కూడా ఉన్నాయి.

"అరె! మీరీ వూళ్లో ఏం చేస్తున్నారు?" అని పలకరించాడు.

"గర్ల్సు హైస్కూలులో లెక్కలు ఎసిస్టెంటుని" అన్నది తాను.

అతనేం చేస్తున్నాడు? అన్న ప్రశ్న అడ్డింది. కాని తాను అడగలేదు. అతనే చెప్పాడు "నేను ఎ. వి. కాలేజీలో లెక్కలు లెక్చరర్‌ని."

"సంతోషం, మా చెల్లెలు, తమ్ముడు, కూడా అక్కడే ఫస్టియరు చదువుతున్నారు."

"పేర్లు ఏమిటి?" అని అడిగాడు.

"సీత, సుందరం."

"ఓ. నా డివిజనే. చాలా సంతోషం."

వీధిలో ప్రసంగం తనకేమీ నచ్చలేదు.

"లోపలికి రండి, అదే మా ఇల్లు" అని ఆహ్వానించింది.

వీధిగదిలో కూర్చోబెట్టి తాను లోపలి కెళ్లి పావుగంటలో కాఫీ చేసి తీసుకొచ్చింది.

"వారింకా రానట్టుందే!" అన్నాడతను.

"ఎవరు?.. ఓ, నేనింకా కుమారినే" అన్నది తాను చిరునవ్వుతో. అతను ఆశ్చర్యంగా చూశాడు తనవైపు.

"అయితే..."

"ఆఁ... మేం ముగ్గురం ఉంటున్నాం" అంది.

"మీ శ్రీమతికూడా ఇక్కడే ఉన్నదనుకొంటాను, మీ ఇల్లు ఎక్కడో చెప్పారే కారు" అన్నది తాను కాఫీకప్పు బల్లమీద పెడుతూ.

"ఇంకా అదేమీ లేదండీ, హోటల్లో ఉంటున్నాను" అన్నాడు. పాపం, ఇంకా పదివేలబేరం కుదరలేదు కాబోలు.

"ఇంకా ఎవరూ షేర్ చేసి ముందుకు రాలేదన్నమాట" అన్నది తాను వ్యంగ్యమైన చిరునవ్వుతో.

అతను కుంచించుకు పోయాడు.

"క్షమించండి శ్రీమణిగారూ, నన్నింకా మాటలతో శిక్షించకండి. అయినాపరమాన్నం తిన్న నోటితో మజ్జిగాన్నం తినలేము న్నామండి," అని "నేనింక వెళతాను" అని లేచాడు.

వీధి గుమ్మంలో శిష్యులు ఎదురైనారు. వాళ్లు ఆశ్చర్యపోయి, సంబాళించుకొని నమస్కారం చేశారు. అతను నవ్వుతూ వెళ్ళిపోయాడు.

"ఆయన మనింటికెందుకొచ్చారే అక్కా?" అడిగింది సీత.

"రేడియో సేవలో పరిచయమైనారులే" అంది ముక్తసరిగా.

(55-వ పేజీ చూడండి)

(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)
కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్.
మదరాసు ఇండస్ట్రీస్ & కామర్స్ డిపార్టుమెంటువారి ఒకశాఖ.
SIST. AS. KS. 25.

## పరిణామం

(8-వ పేజీ తరువాయి)

"చాలా మంచివారే ఆయన, మా డివిజనుకి రెండు సబ్జెక్ట్సు తీస్తారు. బాగా చెబుతారుకూడా" అన్నాడు సుందరం.

తను మెదలకుండా ఊరుకొంది. ఆరాత్రంతా ఆతని ఆఖరి మాటలు మనసులో మెదిలాయి. వాటి అర్థమేమిటి? ఆమాటలనడంలో అతనిభావం? కొత్త ఆలోచిస్తే పదివేల ప్లాను ఇతనిది కాదల్లే ఉంది. అయితే తండ్రి అలాఅంటే ఇతనెందుకూరుకొన్నాడు? ఖండితంగా చెబితే తండ్రి ఏమనగలడు?

ఓ ఆదివారం సీత, సుందరం, మ్యాటనీకి వెళ్లారు. వాళ్లకోసం గోపాలం వచ్చాడు. ఈమధ్య వాళ్ళతో జోస్తీ ఎక్కువైనట్టుంది.

"వాళ్ళు సినిమాకి వెళ్ళారు. పోనీ వచ్చేదాకా కూర్చోండి" అన్నది తాను.

"మీరు వెళ్ళలేదే!" అన్నాడాతను కూర్చుంటూ.

"కొంచెం తలనెప్పిగా ఉంది. అయినా ఇంటివాళ్ళు లేరు. ఇల్లు తాళం పెట్టి వెళ్ళడం ఇష్టంలేక ఉండిపోయాను" అంది. అతనితో ప్రసంగం పెంచడం సుతరామూ ఇష్టంలేదు. పదినిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. అప్పుడతను అన్నాడు.

"మణిగారూ! మీతో ఎన్నాళ్ళనించో ఓమాట చెబుదామనుకొంటున్నాను. అవకాశం చిక్కలేదు. మీ నాన్నగారు మా నాన్నగారితో మాట్లాడినపుడు, మానాన్న పదివేలివ్వలేకపోతే మాటలే అనవసరమని అన్నారుట. దాని ముందు కథ ఇది: మిమ్మల్ని చూశాక నేను మానాన్నతో నా అంగీకారం తెల్పాను. ఆయన కట్నం కుదరాలికదా? అన్నారు. "నాన్నా కట్నం కోసం చెడిపోనివ్వద్దు. వాళ్ళు ఎంత ఇవ్వగలరో అంతే పుచ్చుకో. అసలివ్వలేమన్నాఒప్పుకో నాన్నా నాకోసం" అని బిడియం విడిచి చెప్పాను. ఆయన మాట్లాడలేదు. మౌనం అంగీకార సూచకం అని అనుకొన్నాను. తరవాత వెంటనే ఈ లెక్చరర్ పోస్టుకి ఇంటర్వ్యూకి వచ్చేశాను. నేనులేనప్పుడు మీనాన్నగారు వచ్చారు. తరవాత జరిగింది నాకు తెలిసింది. ఎంతో బాధపడ్డాను. కాని ఏం చెయ్యగలను? చెయ్యి దాటిపోయింది. నాకా అదృష్టం లేదనుకున్నాను. అప్పటినుంచి ఇప్పటివరకు, ఆ విషయంలో విముఖతతోనే ఉన్నాను. ఈనాటికైనా మీరు నాపైగల అభిప్రాయాన్ని మార్చుకొంటారని ఆశిస్తున్నాను. మీరు ఈ నా మాటలన్నీ నమ్ముతున్నట్టయితే నే ధన్యుణ్ణి."

తాను ఏదో లోకంలో ఉన్నట్టనిపించింది.

"మార్చుకో నవసరం లేదు. మీమీద నాకెప్పుడూ సదభిప్రాయమే" అన్నది. అతనిముఖం ఆనందంతో వికసించింది.

"ఇక మీ కేఅభ్యంతరం లేదనుకొంటాను" అన్నాడు మెల్లగా.

"మళ్ళీ ఆదివారం వస్తారుకాదూ?" అంది తాను.

సీత, సుందరం, రాగానే వాళ్లదగ్గర ఏవో పుస్తకాలు తీసికొని వెళ్లిపోయాడతను.

ఆదివారం అంతా తాను ఆలోచిస్తూనే ఉంది. తానంగీకరిస్తే ఏమి? నాన్న కిష్టం ఉండదా? అసలు నాన్నేగా, ఈసంబంధం కోసం ప్రయత్నించింది! అది తప్పిపోతే చాలాబాధపడ్డారు కూడాను. ఈసారి గోపాలం రాగానే తన అంగీకారం తెలుప నిశ్చయించుకొంది.

వారంరోజులకి తానూ, గోపాలం ఇంటికి వచ్చారు. నాన్న గోపాలాన్ని చూసి నివ్వెరపోయారు. అంతలోనే సంబాళించుకొని లోని కాహ్వానించి మర్యాద చేశారు. అమ్మకి ఎంతో సంతోషంకలిగింది. నాన్న ఆరాత్రి తనతో అన్నారు. "నేను చేయలేని పని నీవు చేయగలిగావమ్మా" అని. నాన్న అయిదువేలు కట్నం ఇస్తానన్నారు, గోపాలం వద్దన్నాగాని.

"వచ్చే ఏడుకూడా సీత సుందరం మా దగ్గరే ఉంటారు నాన్నా" అంది తాను "అలాగేనమ్మా" అంటున్న నాన్న కళ్లల్లో నీళ్లు నిలిచినై. అవి ఆనందబాష్పాలో దుఃఖబాష్పాలో ఆయనకే తెలుసు. ★

## మొదటిరోజు

(9-వ పేజీ తరువాయి)

జరుగుతున్న విషయాలెలా తెలుస్తాయి. ఉద్యోగంలో చేరగానే ముందు పై ఆఫీసరుకు కృతజ్ఞత తెలుపుకోవాలన్న విధి మా రక్తంలో యింజెక్టు చేయబడేది. అందుకే ముందు మీవద్దకు సరాసరి వచ్చింది. మీరు కూడా చిన్న క్లర్కు వుద్యోగంనుంచే యింతవరకూ వచ్చారు కాబట్టి కింది వుద్యోగస్తుల సాధకబాధకాలు మీకు తెలుసు. అందుకే మీకు స్టాఫ్ అంటే అంత అభిమానం ఆదరణా అని తెలిసింది. కాబట్టి ముందుముందు నావల్ల పొరపాట్లు యేవయినా జరిగినా, మీ పిల్లవాడిలా భావించి మన్నించగలరు.

"ఆఁ...ఆ...ఏమిటి అలా అంటారు" ముసలాయన వణికే గొంతుకతో అన్నాడు.

"మా నేజర్ని కలుసుకోడం తప్పని సరా సార్" అన్నాడు ఆనందరావు లేస్తూ.

"కలుసుకోడం మంచిదే, కాని ఆయన నాలాంటి సెమ్మదస్తుడు కాడు సుమా! జాగ్రత్త. అయినా నీలాంటివాడు ఆయన దగ్గర సర్దుకుపోగలడు. పరవాలేదు.


రిజిస్టర్డు నెం 2791 హోళీ పండుగలకు టెలిగ్రాం: *Swarnbhumi*

**గొప్ప బహుమతి** మీరు తప్పక ఒక బహుమతి గెలవాలి!

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినది. అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **6225**. మొదటి రెండు వరుసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **1255**. మొదటి ఒక వరుస సరిగానున్న ప్రతి ఆన్సరుకురు. **135**. **a, b or a, c** సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **20**.

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 7 నుండి 22 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగా గాని ఎటు కూడినను మొత్తం 58 వచ్చునట్లు వేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

**ఆఖరు పోస్టింగు తేది 19-3-54 ఫలితము 30-3-54**

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-; 4 ఎంట్రీలకు రు. 3/-లు, 16 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 10/- రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటుచేసిన సీల్డుసాల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సాల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. అంతా సరిగా వచ్చిన సాల్యూషనులను బట్టి మారుచుండును.

| గతపోటీ ఫలితం | | | |
|---|---|---|---|
| 21 | 10 | 9 | 22 |
| 15 | 16 | 19 | 12 |
| 18 | 13 | 14 | 17 |
| 8 | 23 | 20 | 11 |
| మొత్తం 62 | | | |

కానీ గ్యారంటి బహుమతులు మాత్రము మారవు. సాల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి టిక్కెట్టు అంటించిన కవరు పంపవలెను. శెక్రటరీ తీర్పు ఖాయము గాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి:-

**Capital Traders Regd, (16) Post Box 1475, Ch. Chowk, Delhi**